https://epaper.eenadu.net

అన్ని రంగాల్లో మహిళలు ముందుండాలి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజాసేవతో పాటు సామాజిక సేవల్లోనూ మహిళలు ముందుండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలక్కియా సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని సోమవారం గాంధీనగర్‌లోని ఎన్జీవో హోమ్‌లో నిర్వహించిన వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, ఆమె లేనిదే మనుగడ సాధ్యం కాదన్నారు. ప్రస్తుతం అన్ని రంగాల్లో ప్రతిభ చూపుతూ సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా ప్రభుత్వ విభాగాల్లో ప్రజలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఒకవైపు కుటుంబ బాధ్యతలు చూసుకుంటూ.. మరోవైపు వృత్తి జీవితంలో లక్ష్యాలను సాధిస్తూ శక్తి చాటుతున్నారని పేర్కొన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్ మాట్లాడుతూ.. మహిళలకు తగిన ప్రోత్సాహం, అవకాశాలు కల్పిస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ఎన్నో విజయాలు సాధించారని గుర్తు చేశారు. గ్రామీణ మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం రైస్ కేంద్రం ద్వారా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మహిళల క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి జేసీ ఇలక్కియా బహుమతులు అందజేశారు. పలువురు మహిళా జర్నలిస్టులను సత్కరించారు. కళాకారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బి.జానకి, ఎం.సరస్వతి, ఎం.రాజ్యలక్ష్మి, వి.శాంతిశ్రీ, కె.శివలీల, వి.వి.లలితాంబ, వై.సులోచన, ఎ.ఎం.మాధవీలత, పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

బహుమతి అందజేస్తున్న జేసీ ఇలక్కియా. వేదికపై విద్యాసాగర్ తదితరులు

బ్రాయిలర్ ధరలు
(కిలో ఇకి రూ.లలో)

వెన్‌కాప్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -150 రిటైల్ ధర 177 చికెన్ విత్ స్కిన్ - 257 చికెన్ స్కిన్‌లెస్ - 292.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & బ్రీడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం స్కిన్గ్ ధర - 175, 184, 195 చికెన్ విత్ స్కిన్ - 340 చికెన్ స్కిన్‌లెస్ - 350.

ఆకులు రాలే కాలం.. అప్రమత్తత అవసరం

ఇబ్రహీంపట్నం గ్రామీణం, కొండపల్లి న్యూస్‌టుడే

ఈ ఏడాది వేసవికి ముందే ఎండలు మండుతున్నాయి. మరో వైపు అడవిలో చెట్ల ఆకులు రాలిపోతున్నాయి. ఈ నేపథ్యంలో వీటికి నిప్పు అంటుకొంటే మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లుతుంది. మైలవరం నియోజకవర్గ పరిధిలో ఇబ్రహీంపట్నం, జి.కొండూరు మండలాలకు చెందిన 21 గ్రామాల పరిధిలో దాదాపు 850 హెక్టార్ల పరిధిలో రిజర్వు ఫారెస్టు విస్తరించి ఉంది. చాలా మంది ప్రజలు అటవీ సంపదపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ క్రమంలో విలువైన అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అటవీ శాఖతో పాటు ఆయా ప్రాంతాల జనాలపై ఉంది.

మంటలకు కారణాలెన్నో...: రిజర్వు ఫారెస్టు ప్రాంత సరిహద్దు పొలాలకు రైతులు వెళ్తుంటారు. పశువుల కాపర్లు, అటవీ ఉత్పత్తుల సేకరణకు వెళ్లేవారు, జీవాల పెంపకదారులు బీడీ, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా పడేస్తుండడంతో అడవిలో మంటలు వ్యాపిస్తున్నాయి. ఈదురు గాలులకు కొన్ని వృక్షాలు కొమ్మల మధ్య రాపిడి జరిగి నిప్పురవ్వలు వచ్చి ఎండు ఆకులపై పడడంతో కూడా అగ్గి రాచుకుంటుంది. ఎన్టీటీపీఎస్ నుంచి విద్యుత్తు సరఫరా చేసే 220 కేవీ విద్యుత్తు తీగలు రిజర్వు ఫారెస్టు మీదుగా వెళ్తున్నాయి. అప్పుడప్పుడు వాటి నుంచి రాలిపడే నిప్పురవ్వలు మంటలకు ఓ కారణమవుతున్నాయి. మరో వైపు వన్యప్రాణుల కోసం వేటగాళ్లు మంటలు పెట్టి, ఉచ్చులాంటివి పెట్టి తరుముతుంటారు. ఇవి అడవి అంతా విస్తరించి ప్రమాదాలు ఏర్పడుతున్నట్లు స్థానికులు వివరిస్తున్నారు.

రక్షణ చర్యలేవి..: వేసవిలో ఎండు గడ్డి, ఆకులపై నిప్పురవ్వలు పడినప్పుడు మంటలు ఉవ్వెత్తున్న ఎగసిపడుతాయి. ఈ నేపథ్యంలో ప్రమాద స్థాయిని తగ్గించడానికి అడవిలో ఎండు గడ్డిని తొలగించడంతో పాటు ప్రధాన మార్గంలో ఎండు ఆకులను ఎక్కడికక్కడ తొలగించాలి. పొరపాటున అడవికి నిప్పంటుకున్నా అగ్నికీలలు వ్యాపించకుండా మధ్యలోనే ఆగిపోయేందుకు వీలుగా అడవిలో ఫైర్ ట్రాక్‌లు ఏర్పాటు చేయాలి. వీటి కారణంగా ప్రమాదవశాత్తు మంటలంటుకున్నా వ్యాపించకుండా కొంత దూరంలోనే ఆగిపోయేలా ఈ ట్రాక్‌లు ఉపయోగపడతాయి. అడవి ప్రాంత విస్తీర్ణం పెరిగి వన్యప్రాణుల సంతతి పెరగాలంటే అడవుల్లోని మంటలను నియంత్రించాలి.

సంరక్షించేలా చర్యలు.. : కొండపల్లి రిజర్వు ఫారెస్టులో నిప్పు రేగకుండా చర్యలు తీసుకుంటున్నాం. గడ్డి, చెట్ల ఆకులు రాలిన ప్రాంతాల్లో నిప్పు అంటుకున్నా మంటలు వ్యాపించకుండా ఫైర్‌లైన్, ఫ్యూయెల్స్ వంటివి ఏర్పాటు చేస్తున్నాం. ఎండుగడ్డిని కుప్పలు చేస్తూ తొలగిస్తున్నాం. **- శివప్రసాద్, డీఆర్‌వో, కంచికచర్ల**

ప్రకటన

నా క్రయింట్లు, శ్రీ మందాది రమేష్, తండ్రి వెంకటస్వామి, శ్రీ వేమూరి వెంకట నారాయణ, తండ్రి నరసయ్య, శ్రీమతి గడ్డం నాగమణి, భర్త శ్రీనివాసరావు మరియు శ్రీ పాములపాటి నరేంద్ర, తండ్రి నరసింహులు, విజయవాడ వాస్తవ్యుల నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్రయింట్లు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా ఆస్తిని సదరు స్థిరాస్తి యజమానులైన శ్రీ నారాయణం బ్రహ్మానందం, తండ్రి (లేటు) సుబ్రహ్మణ్యం మరియు వారి సోదరుడు శ్రీ నారాయణం వెంకట మారుతీ సీతారామయ్య గార్ల నుండి క్రయం పొందుటకు నిశ్చయించుకొని కొంత సొమ్మును అడ్వాన్సుగా చెల్లించి వారి నుండి ది.05.01.2026న విక్రయ ఖరారును పొందియున్నారు. షెడ్యూలు దాఖలా ఆస్తి శ్రీ నారాయణం బ్రహ్మానందం మరియు వారి సోదరుడు శ్రీ నారాయణం వెంకట మారుతీ సీతారామయ్య గార్ల స్వాధీనపు ఆస్తియై ది.30.11.2006న జి.ఒ.ఎమ్.ఎస్. నెం. 2089రెవిన్యూ(యు.సి.ఎ) డిపార్టుమెంట్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే రెగ్యులరైజేషన్ చేయబడిన దరిమిలా సదరు కాపీని జిల్లా రిజిస్ట్రారు విజయవాడ వారి ఆఫీసులో ఎల్.నెం.16/2012రుగా నోటిపై చేయించుకొని నిర్వివాదముగా అనుభవించుచున్న షెడ్యూలు దాఖలా ఆస్తిలోని వారిలోని రెండవ వారి జాయింటు హక్కుగాగల స్థిరాస్తిని ది.06.03.2012న వారిలోని ఒకటవ వారికి దఖలు పరిచి స్వాధీన పరచగా, మాలోని ఒకటవ వారికి సంక్రమించబడిన షెడ్యూలు దాఖలా ఆస్తిలోని సగ భాగమును మాలోని 2వ వారికి 1వ వారు ది.09.05.2012న దఖలు దస్తావేజు నెం.2995/2012, జిల్లా రిజిస్ట్రీ, విజయవాడగా సంక్రమింపచేసిన తదాది మాలోని 2వ వారు శ్రీమతి కోళ్ళమూడి గంగాభవాని గారికి ది.25.10.2013న క్రయ దస్తావేజు నెం.5953/2013రు, జిల్లా రిజిస్ట్రీ, విజయవాడగా విక్రయించిన దరిమిలా సదరు విక్రయమును ది.14.08.2019న క్రయ రద్దు దస్తావేజు నెం.9536/2019, జిల్లా రిజిస్ట్రీ, విజయవాడగా రద్దు చేసుకొనియున్నారు. తదనుగుణంగా శ్రీ నారాయణం బ్రహ్మానందంకు ది.06.03.2012, దఖలు దస్తావేజు నెం.1480/2012, జిల్లా రిజిస్ట్రీ, విజయవాడగాను మరియు శ్రీ నారాయణం వెంకట మారుతీ సీతారామయ్యకు ది.09.05.2012, దఖలు దస్తావేజు నెం.2995/2012, జిల్లా రిజిస్ట్రీ, విజయవాడగాను జాయింటుగా హక్కు కలిగిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి వారి సర్వ స్వాధీన యాజమాన్య హక్కు భుక్తములలోయున్న ఎటువంటి తగాయిదాలు గాని, కోర్టు గ్రంథములు గాని, మనోవర్తి దావాలు గానీ, తనఖాలు గాని లేని నిర్వివాద ఆస్తియని వారు నా క్రయింట్లకు తెలియచెప్పుచూ విక్రయ ఖరారును చేసియున్నారు. సదరు విషయమై ఎవరికైననూ, ఏవిధమైన అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్రయములుగానీ, మరియే యితర మనోవర్తి దావాలు, హక్కులు గానీ ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి ఏడు రోజులలో లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో ఈ దిగువ చిరునామాకు రిజిష్టరీ పోస్టు తిరుగు రశీదు ద్వారా తెలియచేయవలసినదిగా కోరదమైనది. సదరు గడువు తేదీలోగా చట్టప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్రయములుగానీ, రానియెడల నా క్రయింట్లు షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద ఆస్తిగా భావించి మిగిలిన క్రయ ప్రతిఫలమును చెల్లించి వారి నుండి నా క్రయింట్లు పేరిట గాని, లేదా నా క్రయింటు కోరిన వారి పేరిట గాని రిజిస్టర్ చేయించుకొనగలరు. తదుపరి వచ్చు క్రయములు నా క్రయింట్లును గానీ సదరు ఆస్తినిగానీ ఏ విధంగాను భైంటు చేయజాలవు.

షెడ్యూలు: ఎన్.టి.ఆర్. జిల్లా, (లోగడ కృష్ణా జిల్లా), విజయవాడ జిల్లా రిజిస్ట్రారు వారి యిలకా, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన విజయవాడ, శ్రీనగర్ కాలని, 3వ లైనులో గల ఆస్తికి విజయవాడ విలేజి పార్టస్ ఆర్.ఎస్.నెం.143/2ఎ2, మునిసిపల్ వార్డు నెం.14, పాత అసెస్మెంట్ నెం. 18337/74ఎ/1సి, దరిమిలా అసెస్మెంట్ నెం. 130360, కొత్త అసెస్మెంట్ నెం. 1073054950, డోర్ నెం. 21-10/3-106ఎ రు దాఖలా చ.గ. 355.67లు లేక చ.మీ. 297.39రు స్థిరాస్తి నివేశన స్థలముతో కూడిన ఆర్.సి.సి. భవంతికి హద్దులు: **తూర్పు:** నాంచారయ్య గారి ఆస్తి అ.66.0లు., **దక్షిణం:** యం.సత్యశీత మోహనరావు గారి ఆస్తి అ.48.6లు., **పడమర:** అ.40.0లు వెడల్పు గల రోడ్డు- అ.66.0లు., **ఉత్తరం:** అ.33.0లు వెడల్పు గల రోడ్డు అ.48.6లు.

ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ. 355.67లు లేక చ.మీ. 297.39రు స్థిరాస్తి నివేశన స్థలముతో కూడిన ఆర్.సి.సి. భవంతి మరియు అందలి రివాజుగాగల హక్కులతో సహాయున్నూ.

Dr. ధారా సత్యనారాయణ, Advocate,
డోరు నెం. 36-12-13/3, డా॥కిలారు బుచ్చిబాబు వీధి, మొఘల్‌రాజపురం, విజయవాడ-520 010, Cell No.94403 20435. Phone No. 0866-2573736.
విజయవాడ, తేది: 09-03-2026

సమాజాభివృద్ధిలో అతివల పాత్ర కీలకం

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : మహిళలు ఒక పక్క కుటుంబం, మరోవైపు ఉద్యోగ బాధ్యతలు నెరవేరుస్తూ నేటి సమాజానికి ఆదర్శంగా ఉంటున్నారని ఉపరవాణా కమిషనర్ ఎం.పురేంద్ర పేర్కొన్నారు. సోమవారం డీటీసీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా ఉద్యోగులతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహిళలకు సమాన హక్కులు, సాధికారత, సమాజాభివృద్ధిలో వారి పాత్ర స్ఫూర్తిదాయకం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వారికి గౌరవం దక్కుతోందని పేర్కొన్నారు. కుటుంబానికి ఆధారంగా, సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. అనంతరం ఉద్యోగినులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవోలు పద్మావతి, ఆర్.ప్రవీణ్, ఎస్.వెంకటేశ్వరరావు, ఏపీ రవాణా శాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం.రాజబాబు, ఎంవీఐలు పద్మాకర్, ఉదయ్, అలీ, గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

సన్మానం అందుకున్న ఉద్యోగినులతో డీటీసీ ఉపేంద్ర ఇతర అధికారులు

పికిల్‌బాల్ విజేత.. హెల్ప్ కిచెన్ జట్టు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : రెండ్రోజుల పాటు కాకినాడలో నిర్వహించిన పికిల్‌బాల్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో హెల్ప్ కిచెన్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. నగరంలోని హయత్ హోటల్ డైరెక్టర్ కార్తీక్ రామిశెట్టి, గుంటూరు చెందిన ఆనంద్‌కుమార్ ఈ విజయంలో కీలక పాత్ర పోషించారు. మొత్తం ఆరు జట్లు పోటీలో పాల్గొన్నాయి. విజేతలకు నిర్వాహకులు ట్రోఫీ అందజేసి అభినందించారు. పికిల్‌బాల్ క్రీడకు పెరుగుతున్న ఆదరణకు ఈ లీగ్ నిదర్శనమని క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

సాధించిన ట్రోఫీతో కార్తీక్ తదితరులు

ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టి పెట్టాలి

పాయకాపురం, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జేసీ ఎస్.ఇలక్కియా అన్నారు. నగరంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మొత్తం 131 అర్జీలు వచ్చాయని తెలిపారు. వీటిలో ఎంఏయూడీకీ 37, రెవెన్యూ 28, పంచాయతీరాజ్ 19, పోలీస్ 19, హౌసింగ్ 4, వ్యవసాయం, విభిన్న ప్రతిభావంతుల శాఖ, డీఆర్‌డీఏ, విద్యా శాఖకు మూడేసి చొప్పు అందాయి. ఏపీసీపీడీసీఎల్, పౌర సరఫరాలు, మైన్స్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, గ్రామీణ నీటిసరఫరాకు రెండేసి అర్జీలు వచ్చాయి. అలాగే ప్రజా వైద్య ఆరోగ్యం, మార్కెటింగ్, దేవాదాయ, ఇరిగేషన్, రవాణా శాఖలకు సంబంధించి ఒక్కోటి వచ్చాయి. నిబంధనలు పాటిస్తూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలని, నిర్దేశించిన గడువులోగా సమస్యలు పరిష్కరించాలని ఆమె సూచించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం.సుహాసిని సారథ్యంలో నిర్వహించిన హెచ్‌పీవీ వ్యాక్సిన్ అవగాహన సదస్సులో జేసీ పాల్గొన్నారు. మహిళా అధికారులకు వ్యాక్సిన్ గురించి వివరించారు. అవగాహన గోడప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, జడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

సోనోవిజన్ ఒప్పో స్టోర్ ప్రారంభం

అరండల్‌పేట (సీతారాంపురం), న్యూస్‌టుడే : ఏలూరు రోడ్డులోని రామమందిరం వద్ద సోనోవిజన్ ఎక్స్‌క్లూజివ్ ఒప్పో స్టోర్ నూతన షోరూమ్‌ను సోమవారం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. సోనోవిజన్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షోరూమ్ మేనేజింగ్ పార్టనర్ పొట్లూరి భాస్కర మూర్తి మాట్లాడుతూ.. రూ.11వేల నుంచి రూ.1.10 లక్షల వరకు మొబైల్స్ లభ్యమవుతాయని చెప్పారు. 0 శాతం ఫైనాన్స్, రూ.0 డౌన్ పేమెంట్‌తో మొబైల్స్ కొనుగోలు చేయవచ్చన్నారు. క్రెడిట్ కార్డ్స్‌పైనా క్యాష్ బ్యాక్ ఆఫర్స్ ఉన్నాయని తెలిపారు. ప్రతి కొనుగోలుపై ఆకర్షణీయమైన బహుమతి అందిస్తామన్నారు. కొనుగోలుదారులకు మరింత నమ్మకమైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

రిబ్బను కత్తిరిస్తున్న ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు, పక్కన భాస్కరమూర్తి తదితరులు

భక్తుల వాహనాలు నిలిపేందుకు సౌకర్యం కల్పించాలి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తుల వాహనాలు నిలిపేందుకు సౌకర్యం కల్పించేందుకు ఉన్న ప్రత్యామ్నాయాలపై అధికారులు దృష్టి పెట్టాలని సీపీ రాజశేఖరబాబు పేర్కొన్నారు. దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్, పోలీసు, దేవస్థానం అధికారులతో కలిసి సీపీ కనకదుర్గానగర్ లిఫ్ట్ మెట్లు, ఘాట్ రోడ్డు మార్గాలను క్షేత్ర స్థాయిలో సోమవారం పరిశీలించారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య రోజు రోజుకి పెరుగుతున్న నేపథ్యంలో ఎదురవుతున్న ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఈవో, పాలకమండలి ఛైర్మన్‌లతో చర్చించారు. వాహనాల పార్కింగ్‌కు అనువైన ప్రదేశాలను పరిశీలించి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఈతలు కోటేశ్వరరావు, రమాదేవి, ఏడీసీపీ రామకృష్ణ, ఏసీపీలు దుర్గారావు, రామచంద్రరావు, వన్‌టౌన్ సీఐ గుణరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ అధికారులతో చర్చిస్తున్న సీపీ రాజశేఖరబాబు, ఈవో శీనానాయక్, ఛైర్మన్ రాధాకృష్ణ తదితరులు

సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇస్తానని యువతికి వేధింపులు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : ఉద్యోగం ఇస్తానని యువతికి ఫోన్లు చేసి వేధిస్తున్న ఘటనపై సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. మొగల్రాజపురానికి చెందిన ఓ యువతి.. ఒక అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తోంది. ఈ నెల 5వ తేదీన గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. వి సిగ్మా సాఫ్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్‌నని పరిచయం చేసుకున్నాడు. ఆమె వివరాలు పంపాలంటూ.. తన మెయిల్ ఐడీ ఇచ్చాడు. సదరు వ్యక్తి చెబుతున్న కంపెనీ నకిలీదని గుర్తించిన ఆమె.. అతను ఇస్తానన్న ఉద్యోగాన్ని నిరాకరించింది. ఆ తర్వాత నుంచి ఫోన్ చేసి దుర్భాషలాడుతుండడంతో అతడి చరవాణి నంబరును బ్లాక్ చేసింది. అయినా వేర్వేరు నంబర్ల నుంచి ఫోన్ చేస్తుండడంతో సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

LIC భారతీయ జీవిత బీమా నిగమ LIFE INSURANCE CORPORATION OF INDIA

లైఫ్ ఇన్స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
డివిజనల్ ఆఫీస్: జీవన్ ప్రకాష్, కృష్ణా డే రోడ్, మచిలీపట్నం-521001
ఫోన్: 08672-222058, ఇ-మెయిల్: os.machilipatnam@licindia.com

టెండర్ నోటీసు

LIC OF INDIA, మచిలీపట్నం డివిజన్ వారు కృష్ణా, గుంటూరు, NTR, ఏలూరు, బాపట్ల మరియు పల్నాడు జిల్లాలలో గల తమ ఆఫీసులకు **తేది. 01.04.2026** నుండి **30.06.2026** వరకు కొత్త ఎయిర్‌కూలర్‌లను అద్దె ప్రాతిపదికపై సరఫరా మరియు నిర్వహణ చేయుటకు వ్యక్తులు / కాంట్రాక్టర్స్ / ఏజెన్సీల నుండి టెండర్లు కోరుచున్నారు. వివరములు **Manager, E&OS Dept, LIC Divisional Office,** మచిలీపట్నం లేదా **www.licindia.in/tenders** నుంచి పొందగలరు.

తేది: 10.03.2026, ప్రదేశం: మచిలీపట్నం — సీనియర్ డివిజనల్ మేనేజర్

గణితం పరీక్షకు 531 మంది విద్యార్థుల గైర్హాజరు

మాచవరం, న్యూస్‌టుడే : ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా జిల్లాలో సోమవారం గణితం-2బీ పరీక్ష నిర్వహించారు. దీనికి 531 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి బి.ప్రభాకరరావు తెలిపారు. మొత్తం 30,820 మందికి గాను.. 30,289 మంది హాజరయ్యారని చెప్పారు. 97 కేంద్రాల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీసు కేసు నమోదు కాలేదని ఆయన పేర్కొన్నారు.

భక్తురాలి ఆభరణాల అపహరణ కేసులో అరెస్టు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: దుర్గగుడిలో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తురాలి హ్యాండ్ బ్యాగ్‌లో ఉన్న బంగారు ఆభరణాలు అపహరణ కేసులో విశాఖపట్నం కంచరపాలెంకు చెందిన పాత నేరస్థురాలిని వన్‌టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈనెల 6న హైదరాబాద్ మాదాపూర్‌కు చెందిన సుష్మ కుటుంబ సభ్యులతో కలిసి గుంటూరులో జరిగిన వివాహ వేడుకలకు హాజరయ్యారు. తిరిగి వెళ్తున్న క్రమంలో ఇంద్రకీలాద్రిపై అమ్మవారి దర్శనానికి వెళ్లారు. క్యూలైన్లో వెళ్తుండగా వారి వెనక ఉన్న పాత నేరస్థురాలు బ్యాగ్‌పై చున్నీ వేసి లోపల ఉన్న ఆభరణాల పర్సు చోరీ చేసింది. దర్శనం చేసుకుని బయటకు వచ్చిన తర్వాత బ్యాగ్ జిప్ తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి బ్యాగ్‌ను పరిశీలించగా.. ఆభరణాల పర్సు కనిపించలేదు. చోరీకి గురైనట్లు గుర్తించి వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వన్‌టౌన్ సీఐ గుణరామ్, క్రైం ఎస్సై రఘునాథ్ స్పందించి సీసీ కెమెరాలను పరిశీలించారు. సుష్మ వెనుకే నిల్చోని ఉన్న మహిళ చున్నీ సాయంతో బ్యాగ్‌లోని పర్సు చోరీ చేసినట్లు గుర్తించారు. ఆ మహిళపై హడావుడిగా మల్లికార్జున మహామండపం మెట్లు దిగడం, క్యూలైన్లో వ్యతిరేక దిశలో మెయిన్ రోడ్డుపైకి వచ్చి హడావుడిగా ఆటో ఎక్కి స్థానిక మహేశ్వరి లాడ్జికి వెళ్లింది. ఈ క్రమంలో మెయిన్ రోడ్డుపై ఉన్న సీసీ కెమెరాల్లో ఆమె పోట్ క్లియర్‌గా వచ్చింది. ఆ ఫోటోను న్యాట్‌గిడ్‌కు ఇవ్వడంతో నిందితురాలి ఫోను నంబరు, ఆచూకీ వివరాలు లభ్యమయ్యాయి. రెండు రోజుల వ్యవధిలో నిందితురాలని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. ఆమెపై పాత కేసులు కూడా వెలుగు చూశాయి. చోరీ జరిగిన 129 గ్రాముల బంగారు ఆభరణాలను పోలీసులు రికవరీ చేసే ప్రయత్నంలో ఉన్నారు.

రైలు నుంచి జారిపడి యువకుడి దుర్మరణం

విజయవాడ (మధురానగర్), న్యూస్‌టుడే : విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్ పైవంతెన దిగువున విశాఖపట్నం రైల్వే ట్రాక్‌పై గుర్తు తెలియని ఓ యువకుడు (34) చనిపోయినట్లు రైల్వే పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. రైలు నుంచి జారిపడిపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. మృతుడి జేబులో ఒడిశా చిరునామాతో ఉన్న ఆధార్ కార్డును వారు స్వాధీనం చేసుకున్నారు. 'త్రిలోచన్ సమసి, తండ్రి పేరు ఇంద్ర సమసి, ఏబీసీ కాలనీ, అప్పర్ బాలిజోడి, హాతీబంధ, సునపార్‌బల్, రౌర్కెలా-16' అని ఉంది. మృతుడు త్రిలోచన్ సమసి కావొచ్చని భావిస్తున్నారు. అతని వివరాలు తెలిసిన వారు విజయవాడ రైల్వే పోలీసులను సంప్రదించాలని వారు కోరుతున్నారు.

మహారాజశ్రీ విజయవాడ 14వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
G.W.O.P. No. 6/2026

Between:
జలసూత్రం ఉష, భర్త (లేటు) వెంకట రవీంద్రనాథ్, నివాసం: డోరు నెం.29-3-2, కమలా నివాస్, వెంకటేశ్వరరావు వీధి, గవర్నరుపేట, విజయవాడ-520 002. ...పిటిషనర్

మరియు

NIL .. రెస్పాండెంట్

1) జలసూత్రం గీతా మాధురి, తండ్రి (లేటు) జలసూత్రం వెంకట రవీంద్రనాథ్, 2) జలసూత్రం లక్ష్మీ శ్రావ్య, తండ్రి (లేటు) జలసూత్రం వెంకట రవీంద్రనాథ్, 3) జలసూత్రం వంశి, తండ్రి (లేటు) జలసూత్రం వెంకట రవీంద్రనాథ్ గారి తరపున గార్డియన్‌గా నియమించి మైనరు పిటీషనర్ తరపున జలసూత్రం ఉష పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు మైనరు పిటీషనర్ తల్లి జలసూత్రం ఉష గారి సంరక్షణలో యుండియున్నారు. సదరు మైనరు పిటీషనర్ తరపు యీ దిగువ తెలుపబడిన పిటీషన్ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని మైనర్లు శ్రేయస్సు కోరి పిటీషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని విక్రయించుటకు పర్మిషన్ ఇప్పించవలసినదిగా పై కోర్టులో పిటీషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ నందు ఎవరికైననూ యెట్టి అభ్యంతరములు ఉన్నయెడల తెలుపుకొనే నిమిత్తము ది.23-03-2026 తేదిన ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపవలెను లేని యెడల ఏ విధమైన అభ్యంతరములు లేవని రికార్డు చేసి, తదుపరి ఉత్తర్వులు జారీ చేయబడును.

షెడ్యూలు: యన్.టి.ఆర్. జిల్లా, గుణదల సబ్‌రిజిష్ట్రారు వారి ఏరియాలోని విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో గవర్నరుపేటలోని తుమ్మపాటి వెంకటేశ్వరరావు వీధిలోని చ॥గ॥ 493.0లు స్థలములో నిర్మించబడిన ఆర్.సి.సి.రూఫ్‌డ్ బిల్డింగ్ డోరు నెం.29-3-2, మునిసిపల్ వార్డు నెం.21, రెవిన్యూ వార్డు నెం.9, బ్లాక్ నెం. 14, టి.ఎస్. నెం. 999, ఎన్.టి.ఎస్.నెం. 712రు, పాత అసెస్‌మెంట్ నెం.7374, దరిమిలా అసెస్‌మెంట్ నెం. 183554రులోని, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం. 1073088782లుగా గల గ్రౌండు, మొదటి మరియు రెండు అంతస్తులకు **హద్దులు: తూర్పు:** తుమ్మపాటి వెంకటేశ్వరరావు వీధి అనే మునిసిపల్ రోడ్డు అ.56.8లు, **దక్షిణం:** కస్తూరి సూర్యనారాయణ గారి ఆస్తి అ.78.0లు, **పడమర